# తల్లీ! నిన్ను దలంచి

## అందాల తెలుగు పద్యాల లోవెలుగులు

డా॥ పాపినేని శివశంకర్



**పాపినేని శివశంకర్** గుంటూరు జిల్లా నెక్కల్లులో 6 నవంబర్ 1953న 'విజయ' దీపావళినాడు వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. తల్లిదండ్రులు శాంతమ్మ, వెంకట కృష్ణారావు. భార్య గృహలక్ష్మి, పిల్లలు సృజన, స్పందన.

నెక్కల్లు, తుళ్లూరులలో పాఠశాల విద్యానంతరం, గుంటూరు జె.కె.సి. కళాశాలలో, ఆంధ్ర యూనివర్సిటీ పి.జి. సెంటర్, నల్లపాడులో బి.ఎ., ఎం.ఎ. పూర్తిచేశారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విశ్వవిద్యాలయంలో 'సాహిత్యం–మౌలిక భావనలు' అంశంపై పరిశోధన చేశారు. బి.ఎ., ఎం.ఎ., పిహెచ్.డి.లలో స్వర్ణ పతకాలు సాధించారు. 1977 నుండి బి.ఎస్.ఎస్.బి. కళాశాల, తాడికొండలో తెలుగు అధ్యాపకులుగా, ప్రిన్సిపల్‌గా పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు ఉత్తమ అధ్యాపక పురస్కారం పొందారు.

కథ, కవిత్వ, విమర్శ రంగాలలో సాహితీ త్రిముఖుడుగా పేరు పొందిన పాపినేని నాలుగు కవితా సంపుటాలు వెలువరించారు. అవి– *స్తబ్ధత–చలనం, ఒక సారాంశం కోసం, ఆకుపచ్చని లోకంలో, ఒక ఖడ్గం–ఒక పుష్పం. మట్టిగుండె, సగం తెరిచిన తలుపు* కథా సంపుటాలు ప్రచురించారు. *సాహిత్యం–మౌలిక భావనలు, నిశాంత* విమర్శ గ్రంథాలు వెలువరించారు. వీరి సహ సంపాదకత్వంలో వార్షిక కథ, కవితా సంకలనాలు వెలువడుతున్నాయి. *కవితా! ఓ కవితా!, విస్మృత కథ, రైతు కవిత* సంకలనాలకు సహ సంపాదకులు.

ఫ్రీవర్స్ ఫ్రంట్, తెలుగు విశ్వవిద్యాలయం, ఆంధ్రప్రదేశ్ అధికార భాషాసంఘం, డా॥ గరికపాటి, జ్యేష్ఠ సాహితి, డా॥ సి. నారాయణరెడ్డి, నూతలపాటి, నాగభైరవ కళాపీఠం, విశాలాంధ్ర మొదలైన వివిధ పురస్కారాలు పొందారు.

ఉపనిషత్ చింతన, బౌద్ధదర్శనం, మార్క్సిస్టు దృక్పథం, అస్తిత్వవాదం, ఎరిక్‌ఫ్రామ్ సామాజిక ఆలోచనల ప్రభావం పాపినేని శివశంకర్ మీద ఉంది. శివశంకర్‌ది సమాహార తాత్త్విక దృక్పథం.

# తల్లీ! నిన్ను దలంచి

అందాల తెలుగుపద్యాల లోవెలుగులు

డా॥ పాపినేని శివశంకర్



అమరావతి పబ్లికేషన్స్
గుంటూరు



**TALLEE! NINNU DALANCHI**
**Essays on Telugu Poems**
by

**Dr. Papineni Sivasankar**
*4 - 5 - 29 /60, 3rd lane, Vidyanagar, Guntur-522007*
*sspapineni@yahoo.com ; Ph : 9866281618*

First Edition : September, 2012

*Cover Painting*
Kalaprapurna **Dr. BAPU**

*Illustrations*
**KOLLOJU**

*Cover Design*
**Sita, Akshara Creators**

*Publication*
**Amaravathi Publications**
*4-21-81, Saibaba Road,*
*Chaitanyapuri, Guntur - 522 007*
*ph; 9291530714*
*Sole Distribution*
**Visalandhra Publishing House**
Hyderabad

*For Copies*
**Visalandhra Book House**
Hyderabad and its branches in A.P.

*Composed & Designed at*
**Akshara Creators**
*Mathrusri Apts., Hyderguda*
*Hyderabad-500029. Phone: 040-23244088*

Printed at
**Charita Impressions**
Azamabad Industrial Area, Hyderabad.
Phone: 040-27678411

**₹ 250. $ 25.**

*ఒరులేయవి యొనరించిన*
*నరవర! యప్రియము తన మనంబున కగుఁ దా*
*నొరులకు నవి సేయకునికి*
*పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్*



# తెలుగువారి సొత్తు

తెలుగు పద్యం వయస్సు ఇంచు మించుగా రెండు వేల ఏళ్లు. పోయింది పొల్లనుకొన్నా బండ్లకెత్తి దగినంత పద్యకవిత్వం మనకు మిగిలే ఉంది. ఈ సుదీర్ఘకాలంలో ఎన్ని ధోరణులు, ఉద్యమాలు ప్రబలినా పద్యకవిత్వం తన ప్రాభవాన్ని కోల్పోలేదు. ప్రాతఃస్మరణీయులైన కవిత్రయం తరవాత పాలకురికి సోమన, నాచన సోమన, శ్రీనాథుడు, పోతన, ప్రబంధ కవులు ఇలా ఎందరో తమ ప్రతిభాపాటవాలతో తెలుగు కవిత్వాన్ని సుసంపన్నం చేశారు.

నన్నయ నానారుచిరార్థసూక్తి నిధిత్వం, తిక్కన తెలుగు తియ్యందనం, ఎఱ్ఱన రసోచిత బంధం, శ్రీనాథుని శృంగారం, పోతన భక్తి, ప్రబంధకవుల ప్రణయానురక్తి, కంకంటి పాపరాజు కరుణ- ఇలా శాఖోపశాఖలుగా విస్తరిల్లిన తెలుగు కవితా కల్పవృక్షానికి కొత్త అందాలు సంతరించిన శివకవులదొక ప్రత్యేకమైన శాఖ.

ప్రాచీన సాహిత్యంలో మతవిశ్వాసాలున్నాయి. వర్ణ ధర్మాలున్నాయి. అగ్ర నిమ్నవర్ణ భేదాలున్నాయి. మానవ సంబంధాలు, అనురాగాలు, ఆప్యాయతలు, నైతిక విలువలు ఈ కవిత్వంలో కనిపిస్తాయి. మన గతంలో ఉన్నవి, జరిగినవి తెలుసుకొనటానికి ప్రాచీన సాహిత్యం చదవాలి. గతమంతా నాస్తికాదు. మంచి గతమున కొంచెమేనా, చాలా ఉంది.

పద్యం తెలుగువారి సొత్తు. ప్రాచీన భాషగా తెలుగుకు గౌరవం లభించిన సందర్భంగా ఈ చిఱు కానుకను తెలుగు రసజగత్తుకు సమర్పిస్తున్నాము.

విలువైన తెలుగు పద్యాలను భాషా సాహిత్యాభిమానులకు పరిచయం చెయ్యమని కోరడంతోనే అందుకు పూనుకొని ఈ అమూల్య రచన ప్రచురించే భాగ్యాన్ని కలిగించిన సుప్రసిద్ధ కవి డా॥ పాపినేని శివశంకర్‌గారికి ధన్యవాదాలు. అద్భుత ముఖచిత్రంతో ఈ గ్రంథాన్ని అలంకరించిన ప్రముఖ చిత్రకారులు డా॥ బాపుగారికి, అందుకు సహకరించిన డా॥ జంపాల చౌదరిగారికి, శ్రీ గంధంగారికి, పద్యభావాలకు తగిన బొమ్మలు గీసి ఇచ్చిన చిత్రకారులు శ్రీ కొల్లోజుగారికి, ఈ గ్రంథానికి అక్షరాకృతితో పాటు రూపురేఖలు దిద్దిన అక్షర క్రియేటర్స్ సీతగారికి, ముద్రణ విషయంలో సహ కరించిన సాహితీ బంధువు శ్రీ వాసిరెడ్డి నవీన్‌గారికి తదితర మిత్రులకు కృతజ్ఞతాభివందనాలు.

- పల్లూరు శివప్రసాద్



# పద్యంబొక్కటి చెప్పి...

తెలుగు పద్యానికి నాకు చిన్నప్పటి సావాసం. 'ఎవ్వనిచే జనించు', ' తల్లీ ! నిన్ను దలంచి' అనే ప్రార్థనలతో ప్రాథమిక పాఠాలు మొదలుబెట్టే రోజుల్లోనే తెలుగు పద్యంలో ఏదో అందం, ఆనందం ఉన్నాయనిపించేది. తిక్కన, పోతన, శ్రీనాథుడు, ధూర్జటి, శతక కవుల పద్యాలు ఒక్కసారికే కంఠస్థమైపోయేవి. ఛందో వ్యాకరణాలంకారాల మీద మెల్లగా పట్టు చిక్కింది. బి.ఏ. చదివే నాటికే ఆశు కవితలల్లటం, పద్య ఖండికలు రచించటం అలవాటైంది. తెలుగు అధ్యాపక వృత్తిలో మరింతగా ప్రాచీన సాహిత్యం అధ్యయనం చేశాను. తరగతి గదిలో పాఠ్యపుస్తకం చూడకుండానే పద్యాలకు దండాన్వయం చెప్పటం, ఆ కాలంనాటి చారిత్రక, సామాజిక విశేషాలు విశ్లేషించటం చాలా ఇష్టం నాకు. తిక్కన నాకెంతో నచ్చిన కవి.

తొలి పంతులుగారు శ్రీ నన్నపనేని అంకినీడు మొదలు తెనుగుతీపి, పద్యవిద్య తెల్పిన తెనుగులెంక తుమ్మల సీతారామమూర్తి, శ్రీ నాగళ్ల గురుప్రసాదరావు, బ్రహ్మశ్రీ ఓరుగంటి నీలకంఠశాస్త్రి, ఆచార్య ఎస్వీ జోగారావు, ఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తి, ఆచార్య బొడ్డుపల్లి పురుషోత్తం, డా.గుండవరపు లక్ష్మీనారాయణ, డా.గొల్లపూడి ప్రకాశరావు, డా. కడియాల రామమోహనరాయ్ మొదలైన గురువుల్ని ఈ సందర్భంగా తలుచుకొంటాను.

ప్రాచీన కవితారూపానికి, వర్తమాన సామాజిక వస్తువుకి నడుమనున్న తాత్విక వైరుధ్యం వల్ల కవిగా నేను వచనకవిత్వం వైపు మొగ్గాను. అయితే ప్రాచీన కవిత్వంపై అధికారం వచనకవిత్వ రచనకి ఎంతో ఉపకరిస్తుందని అనుభవం ద్వారా తెలుసుకొన్నాను. ఏ రకంగా అది ఉపకరిస్తుంది? తిక్కన తెలుగు భాషా విశ్వరూపం చూపి తత్వదర్శనం చేయిస్తాడు. అక్షరరమ్యత నన్నయ చూపితే, ఉద్ధత శైలి శ్రీనాథుడు ప్రదర్శిస్తాడు. రాయలు ఊహాశాలితని పెంచుతాడు. భట్టుమూర్తి, చేమకూర అలంకార వైభవం వివరిస్తారు. పోతన భావోన్మీలత నేర్పుతాడు. వేమన వ్యంగ్యశస్త్రం అందిస్తాడు. వాక్యనిర్మాణం, అన్వయక్రమం, పదబంధాలు, భావశబ్ద చిత్రాలు, సంధి సమాస కల్పనలు, శబ్దసాధుత్వం, నిర్మాణశిల్పం మొదలైన అనేక విషయాల్లో వెనకటి కవులు పాఠాలు చెపుతారు, మనం చెవి ఒగ్గి వింటే. రచనలో శైలీ భేదాలెట్లాంటివో తెలుస్తాయి. ప్రాచీనకవిత్వం శ్రద్ధగా ధారణ, అధ్యయనం చేసిన వాళ్లు తతిమ్మా వాళ్ల కన్న పటిష్ఠంగా, గాఢంగా వచన కవితలల్లగలరు.

వ్యావహారిక భాషావాదం ప్రాచీన కవిత్వాభిలాషను ఎంతో కొంత దెబ్బతీసింది. కావ్యభాష ఆధునిక రచనలకు పనికిరాదని తిరస్కరించే క్రమంలో అవి చదవనవసరం లేదనే భ్రమ

ఏర్పడింది. మన భాషావ సరాలకి, ముఖ్యంగా కవిత్వావసరాలకి కేవలం మనం మాట్లాడే భాషలోని మాటలు చాలవనే తెలివిడి తప్పింది. భాషా స్వేచ్ఛావాదం చాలచోట్ల విశృంఖలత్వానికి దారి తీసింది. తత్ఫలితంగా ఇప్పటి కవిత్వంలో అపశబ్దాలు, అక్రమసంధులు, వికృత సమాసాలు చోటు చేసుకొంటు న్నాయి. వ్యావహారిక భాషావాదం అంటే వ్యవస్థా విధ్వంసం కాదు. సామెతలు, జాతీయాలు, తెలుగు పలుకు బడులతో నిండిన సజీవ స్రవంతిని రచనల్లో కాపాడుకోవటమే. అందుకు ప్రాచీన కవిత్వాధ్య యనం సాయపడుతుందేగాని నష్టం చెయ్యరు.

ఆధునికతని ప్రేమించే వాళ్లకి పద్యకవిత్వం అనగానే ఒళ్లు కంపరమెత్తటానికి కారణాలు లేకపోలేదు. అవేమిటంటే 1. గ్రాంథిక భాషా క్లిష్టత, 2. భూస్వామ్య-రాజరిక దృక్పథం, 3. వర్ణభేద భావజాలం, 4. సమాజగతితో అసంబంధం. ఇటువంటి అంశాల వల్ల ఆ కవిత్వం ప్రగతివాదులకు మింగుడు పడలేదు. వాటిని నేను సమర్థించను. అయితే వాటికతీతమైన విలువైన సంగతులెన్నో ప్రాచీనకావ్యాల్లో ఉన్నాయి. వాటిని మనం కోల్పోనవసరం లేదు.

ప్రాచీన సాహిత్య సంప్రదాయం మార్పుకు అతీతమనుకొన్న సంప్రదాయవాదులు భాష పరిణామశీలమని గుర్తించలేదు. సంప్రదాయం సమస్తం ఆధునికతకు వ్యతిరేకమనుకొన్న ప్రగతివాదులు భాషావ్యవస్థలోని అవిచ్ఛిన్నతని గుర్తించలేదు. దానితో అటు సంప్రదాయవాదం, ఇటు ప్రగతివాదం వైరి శిబిరాలయ్యాయి. రెండూ అతివాదాలే.

ఏనాటి సాహిత్యమైనా అప్పటి చారిత్రక పత్రమే. కాల ప్రతిఫలనమే. అయితే అప్పటి చారిత్రక, కాలిక ధర్మం ఆ సాహిత్యంలో వాస్తవికంగా ప్రతిఫలించవచ్చు. వక్రంగాను ప్రతిఫలించవచ్చు. ఎట్లా ప్రతి ఫలించినా అదొక చారిత్రకపత్రమే గనుక అప్పటి విశేషాలు తెలుసుకోవటానికి ఆ సాహిత్యం ఉప యోగపడుతుంది. అంతే కాదు. జీవితసౌష్ఠవానికి అవసరమైన నైతిక, తాత్విక మణులెన్నో ఆ సాగరంలో ఉన్నాయి. మనకు రావాల్సింది ఈతే! ఈ గమనిక లేని ప్రగతివాదులు దురుసుతనంతో పాతదంతా రోత అని ఈసడిస్తారు. 'పద్యాల నడుముల్' విరగదన్నటానికి దుడ్డుకర్రలు చేతబూనుతారు.

ప్రాచీన కవిత్వంలో అతిమానుషమైన లేదా దైవీయమైన అంశాలెన్నో వస్తాయి. దేవుడున్నాడో లేడో నాకు తెలియదు. దేవుడు సందేహం కావచ్చు, భక్తుడు నిజం. భక్తకవి అస్తిత్వవేదన నిజం. ఆత్మవేదనలో నుంచి వచ్చిన ఏ భావోద్వేగాన్ని మనం తక్కువ చేసి చూడనక్కరలేదు. దేవుడిపై అవిశ్వాసం అన్నమయ్య కీర్తననో, పోతన గజేంద్రుడి ఆర్తినో ఆస్వాదించటానికి అడ్డం కాబోదని నా అవగాహన.

ఈ పుస్తకంలో నా ప్రణాళిక ఏమిటి? ప్రాచీనకాలం నుంచి ఆధునికత మొదలైన 20వ శతాబ్దం తొలిపాదం వరకు నేనొక గిరి గీసుకొన్నాను. నవీన పద్యకవుల జోలికి పోలేదు, తుమ్మల, జాషువ తప్ప. అది మరొక సంపుటి అవుతుంది. సుప్రసిద్ధ కవులతో పాటు మరుగునబడ్డ కవుల మంచిపద్యాలు కూడా గ్రహించాను. వైవిధ్యం తెల్పటం కోసం కొన్ని చమత్కార పద్యాలు, చాటువులు చేర్చాను. భాషకు, సంస్కృతికి దూరమవుతున్న నేటి విద్యార్థులకు నైతిక, సాంస్కృతిక విలువలు నేర్పే పద్యాలు తీసుకొన్నాను. పండిత సంప్రదాయపద్ధతిలో పద్యానికి టీకా తాత్పర్యాలు, వ్యాకరణాంశాలు చెప్పటం నా పద్ధతి కాదు. ఆ పద్యం వెనక కవి తత్వం తెల్పటానికి ప్రయత్నించాను. ఆ పద్యాన్ని ఆ కాలంతో అనుసంధించి, నాకు తెలిసిన చారిత్రక, సామాజిక విశేషాలు వివరించాను.

పెద్దలు చెప్పిన వాటిమీద ఆధారపడకుండా మూలగ్రంథాలను సంప్రదించటం నా పద్ధతి. దానితో పాటు సాహిత్య విమర్శల్ని, సాహిత్యేతర గ్రంథాల్ని పరామర్శించాను. పండితుల అభిప్రాయాలకు

నా దృక్పథానికి తేడా వచ్చినప్పుడు నా ఆలోచన నేను ప్రతిపాదించాను. పద్యవిశ్లేషణలో భాష, ఛందస్సు, వ్యాకరణం, అలంకారం, కవిత్వ వైభవం మొదలైన అనేకాంశాలు విశదీకరించాను. అందులో ఏవైనా పొరపాట్లుంటే అందుకు నా జ్ఞానపరిమితి కారణమై ఉంటుంది. వాటిని తరవాత ప్రచురణలో సవరించుకోగలను. ఈ పద్యప్రయాణంలో అక్కడక్కడ ఏ అన్నమయ్యో, త్యాగయ్యో, క్షేత్రయ్యో, వీరబ్రహ్మమో కనిపిస్తే దారి తప్పినట్టు అనుకోవద్దు. వాళ్లు లేకుండా తెలుగు కవిత్వచరిత్ర సమగ్రం కాదు. అందుకే పదకవిత్వం కూడా పట్టుకొన్నాను.

అమెరికాలో వెలువడే *తెలుగునాడి* పత్రికలో 'రసధుని' శీర్షిక నన్ను నిర్వహించమని ఒక సుముహూర్తాన వర్కింగ్ ఎడిటర్, మిత్రుడు వాసిరెడ్డి నవీన్ అడిగాడు. ఆ శీర్షిక కింద కొన్ని పద్యాలు వ్యాఖ్యానించ సాగాను. అట్లా మొదలైంది ఈ విశ్లేషణ. దాన్ని ప్రోత్సహించినూరు అప్పటి *తెలుగునాడి* సంపాదకులు, తానా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ అధ్యక్షులు డా. జంపాల చౌదరి.

కవి హృదయం గుర్తించే సందర్భంలో, అర్థ నిర్ణయంలో అన్వయంలో సందేహాలు రేకెత్తినప్పుడు గురువుగారు, మహా పండితులు శ్రీ నాగళ్ల గురుప్రసాదరావు, సహస్రావధాని, ప్రియమిత్రులు డా. గరికపాటి నరసింహారావు మొదలైనవారు తగిన ఆలోచనలు చెప్పారు. పద్యాల ఎన్నికలో సారాంశ పరిశీలనలో *'తన కిష్టుడున్ సహాధ్యాయుడు నైన వాడు'* గొడవర్తి వెంకట సుబ్రహ్మణ్యం *'అభిమతస్థితి'* తో తోడయ్యాడు.

గ్రంథసేకరణలో మాస్టారు డా. కడియాల రామమోహనరాయ్, అభిరుచి గల ఆత్మీయుడు శ్రీ మోదుగుల రవికృష్ణ, సద్గ్రంథకోశం శ్రీ లంకా సూర్యనారాయణ, విలక్షణ భాషాసేవకులు శ్రీ అరిశెట్టి సాయిప్రసాద్ ఎంతగానో చెయ్యందించారు.

పట్టుబట్టి నా సోమరితనం వదిలించి, మునుపు రాసిన పద్యాలతో పాటు మరిన్ని రాయించి ఒక పుస్తకంగా తెస్తున్నవాడు ప్రియమిత్రుడు, ఉత్తమ నాటక రచయిత శ్రీ వల్లూరు శివప్రసాద్.

నా పుస్తకానికి బాపుగారి ముఖచిత్రం చిరకాలపు కోరిక. దానికై డా॥ జంపాల చౌదరిగారు సంప్రదించ గానే సహృదయంతో చక్కని చిత్రం ఇచ్చారు కళాప్రపూర్ణ డా॥ బాపుగారు.

ప్రతి పద్యానికి సందర్భోచితంగా బొమ్మలు వేసినవారు శ్రీ కొల్లోజు.

వ్యాఖ్యాన రచనలో ఎన్నెన్ని సవరింపులు చేసినా నా చాదస్తం భరించి అక్షరకల్పన చేసిన సృజనశీలి, అక్షర క్రియేటర్స్ శ్రీమతి పొన్నపల్లి సీత.

ఇంతమంది తోడ్పాటు లేకుండా ఈ పుస్తకం వెలుగు చూసేది కాదు. అందరికీ వినమ్రంగా ధన్యవాదాలు తెల్పుకొంటాను.

జీవిత సంస్కారం నేర్పే మహాకవులెందరో. అందరికీ ఈ నా పద్యవందనం.

***జయము సుసంస్కృతీ మధు రసాయనలోల కవీశరాశికిన్***
***జయము జరారుజా భయవిషాద దవిష్ఠ కవీంద్ర వాణికిన్***
***జయమమృతోపమేయ రససంభృత భవ్యకలా తపస్యకున్***
***జయము జయమ్ము శాంతిమయ సత్యపథప్రియ కావ్య సృష్టికిన్***

*గుంటూరు, 1 సెప్టెంబర్ 2012*

– పాపినేని

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1161**

* * *